మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన ఈవీఎం గోదాం వద్ద భద్రత, సిబ్బంది హాజరు ఎప్పటిలాగే ఉండాలని అలాగే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంలు భద్రపరిచిన గోదాంలను తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాల కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఉన్న



ఈవీఎం గోదాంను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

ఈవీఎం గోదాంను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఈవీఎం గోదాం భద్రతకు నియమించిన సిబ్బంది హాజరు అదే విధంగా పోలీసు బం దోబస్తు తదితర అంశాలను ఈవీఎం ఆవరణను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, మహబూబ్‌నగర్ అర్బన్ తహసిల్దార్ పార్థ సారథి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చైతన్య ఎన్నికల విభాగం జాఫర్ తదితరులు ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యంతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలి..

## గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యంతో పాటు నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీఎస్ఎంఐడీసీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న అప్తమాలజీ రూమ్ నిర్మాణ పనులను పరిశీలించి పరికరాలు ఏసీ అన్నింటినీ అమర్చి త్వరగా పనులు



ఆసుపత్రిలో రోగులను పరామర్శిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

పూర్తి చేయాలని ఆసుపత్రి నుండి బయటికి వెళ్ల డ్రైనేజీ పైప్ లైన్ ను చెక్ చేయించాలని సంబంధిత కాంట్రాక్టర్, డీఈ లకు ఆదేశించారు. ఓపీ వార్డు, సర్జికల్ వార్డు, డయాలసిస్, ఐసీయు చిన్న పిల్లల వార్డులతో పాటు ఆపరేషన్ థియేటర్, మార్చురూమ్, లేబర్ వార్డును పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. చిన్నబాబుకు సంబందించిన కేసు షీట్ పరిశీలిస్తూ రక్తహీనత ఉన్నందున ఏమేమి మందులు వాడుతున్నారని డా.ప్రదీప్ ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు సరిగ్గా నిర్వహించాలని అందులో పేషెంట్ ఫోన్ నెంబర్ ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం కలియ తిరుగుతూ పరిశుభ్రత పాటించాలని రోగుల వెంట వచ్చే వారు భోజనాల కోసం షెడ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలనప్యాలీ మోటివ్ సేవ కేంద్రాన్ని పరిశీలించారు. పేషెంట్ లు ఎంతమంది ఉన్నారు, హోం విసిట్ ప్లాన్ చేయాలని ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యత మరింత పెంచాలని అందుకు నిబద్దతతో పని చేయాలని డాక్టర్ లకు ఆదేశించారు. అన్ని వైద్య సేవలు అందించగలిగేలా సిద్దంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం ఆడిటోరియం నిర్మాణ పనులను పరిశీలించారు. పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్ భాస్కర్ మ్యాప్ ద్వారా వివరిస్తూ మూడు నెలల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ కు తెలిపారు. మిగిలిన పనులకు అంచనా వివరాలు ఇవ్వాలని ఈఈకి ఆదేశించారు. తదనంతరం బాల భవన్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలరింగ్,ఫ్లోరింగ్ పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

# ప్రజల ఆరోగ్య భద్రతకే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత...

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి..

**వెల్దండ, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకే సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో రూ.20లక్షల నిధులతో చేపట్టనున్న పల్లె దవాఖానా, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ పొనుగోటి వెంకటేశ్వర్‌రావుతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో



పల్లె దవాఖాన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే, పలువురు నాయకులు

చేయనటువంటి అభివృద్ధి, సంక్షేమాన్ని సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత కేటాయిస్తున్నారని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్య భద్రతకై వారి ముందుకే పల్లె దవాఖానాలు, భక్తి దవాఖానాలను తీసుకొచ్చారు. నియోజకవర్గంలో 37 పల్లె దవాఖానాలు మంజూరయ్యాయని, అందులో 7 వెల్దండ మండలానికి మంజూరైనట్లు తెలిపారు. మొట్ట మొదటిగా కొట్ర గ్రామంలోని పల్లె దవాఖానాను ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఆర్థిక శాఖ మంత్రి జనరంజకమైన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారని, బడ్జెట్ సంక్షేమ వర్గాల బడ్జెట్ అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి చూపించారని, తెలంగాణ రాష్ట్రంపై ప్రధాని మోడీ అన్ని విధాలుగా అన్యాయానికి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి స్పష్టంగా కనిపిస్తుందని, ప్రాజెక్టులకు జాతీయ హోదా, కొత్త రైల్వే ప్రతిపాదనలు ఏవి లేవన్నారు. కేంద్రం ఎన్ని అడ్డంకులు సృష్టించిన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధిని జోడెద్దుల్లా పరిగెత్తిస్తున్నారని తెలిపారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, ఎంపీడీఓ మోహన్‌లాల్, ఎంపీఓ సునిత, ఎంపీటీసీ రాములు, రైతు సమన్వయసమితి కన్వీనర్ భాస్కర్‌రావు, నాయకులు జైపాల్‌నాయక్, బాలేమియా, జంగయ్య, శ్రీనునాయక్, విష్ణు తదితరులు ఉన్నారు.

# విద్యార్థినిని అభినందించిన మహబూబ్‌నగర్ కలెక్టర్ రవి నాయక్..

**రాజాపూర్,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రంలో గల ఆగస్త్య విద్యాలయ పాఠశాలకు చెందిన విద్యార్థిని డి.మైథిలి బాటిల్ బ్రిక్ అంశంలో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సైన్స్ సిటీలో జరిగిన 30వ బాలల సైన్స్ కాంగ్రెస్ లో పాల్గొని బంగారు పథకం సాధించిన విద్యార్థిని డి.మైథిలి ని జిల్లా కలెక్టర్ రవినాయక్, డీఈఓ యాదయ్య లు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్



విద్యార్థిని అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

అధికారి శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ జె.సురేందర్, గౌడ్ టీచర్ రాజ్ కుమార్, పీఈటీ బాలకృష్ణ, యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథతో.. పల్లెపల్లెకు నీళ్లు..!

2014 అసెంబ్లీ ఎన్నికలకు ముందు..ఎక్కడ ప్రచారానికి వెళ్లినా నీళ్ల బిందెలతో మహిళలు నిరసన తెలిపిన రోజులు..ఎక్కడ చూసినా నీటి వ్యథమే. తాగడానికి కూడా నీళ్లు దొరకని దుస్థితి. రెండు వారాలకు ఒకసారి నీళ్లు అందే దుస్థితి. అదీ ఒక్క ట్యాంకర్ నీళ్లు పంపితే అక్కడ గుంపులుగా ఏర్పడి ఒక్క బిందె నీటికోసం రోజంతా నిలబడి కొట్లాడి తెచ్చుకునే వాళ్లు. మళ్లీ ఎన్నికల నాటికి తాగునీళ్లిస్తే తప్పా ఓట్లడగమని చెబుతూ ప్రచారానికి దిగిన శ్రీనివాస్‌గౌడ్ గెలిచిన తర్వాత ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. సీఎం కేసీఆర్ మానసపుత్రిక మిషన్ భగీరథ పథకానికి 2016లో శ్రీకారం చుట్టగా పాలమూరులోనూ యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.932 కోట్లతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దాదాపు లక్షా యాభై వేలకు పైగా నూతన నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేసి ఇంటింటికీ తాగునీరందిస్తున్నారు.







- అపర భగీరథుడై ఆడబిడ్డల ఆత్మగౌరవ నినాదమై..
- కృష్ణమ్మకు నడక నేర్పించి..పల్లెలకు పరుగులు పెట్టించి..
- కొండలు, గుట్టలు దాటించి..- ఇంటింటికీ నీళ్లందించి..
- కన్నీటి వ్యథను తీర్చి పాలమూరు గొంతు తడిపిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- రూ.932కోట్లతో ..2లక్షలకుపైగా నల్లా కనెక్షన్లు
- మహబూబ్‌నగర్ జిల్లాలో సత్ఫలితాలిస్తున్న మిషన్ భగీరథ

**మిషన్ భగీరథ పనులు - గ్రామీణ వివరాలు..**

| | మిషన్ భగీరథకు ముందు | మిషన్ భగీరథ తర్వాత |
|---|---|---|
| నీటి శుద్ధి కేంద్రాలు | మూడు(48ఎంఎల్‌డీ) | ఐదు(195ఎంఎల్‌డీ) |
| పైప్‌లైన్ | 396 కి.మీ. | 3827కి.మీ. |
| జల భాండాగారాలు | 412 | 1276 |
| నల్లాలు | 9017 | 1,58134 |

**మిషన్ భగీరథ పనులు- పట్టణ వివరాలు..**

| | మిషన్ భగీరథకు ముందు | మిషన్ భగీరథ తర్వాత |
|---|---|---|
| నీటి సరఫరా | 38ఎంఎల్‌డీ | 82.12 ఎంఎల్‌డీ |
| పైప్‌లైన్ | 203కి.మీ. | 885కి.మీ. |
| జల భాండాగారాలు | 28 (12579కేఎల్) | 63(26210కేఎల్) |
| నల్లాలు | 21,089 | 53140 |

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి6,ప్రభాతవార్త: చెంతనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నా కనీసం తాగునీటికి కూడా నోచుకోలేని జిల్లా పాలమూరు. ఏండ్ల నుంచి ఇదే మాట చెబుతూ కాలం వెల్లదీస్తూ వచ్చారు గత పాలకులు. ఉదయం లేచిందే మొదలుకొని రాత్రి వరకు నీళ్ల లేనిదే ఏ పని జంగదు. తాగునీరు లేకుంటే మానవ జీవనం అస్తవ్యస్తంగా ఉండేది. తెలంగాణ వచ్చాక పరిస్థితి మారింది. మన నీళ్లు మనకే అనే నినాదంతో కృష్ణా జలాలను జిల్లాలో పారేలా చేశారు. ఎత్తిపోతల పథకాలతో కాలువలకు నీళ్లు మళ్లించారు. మిషన్ భగీరథ పథకంతో పల్లెపల్లెకు నీళ్లు వచ్చేలా చేయడంతో గ్రామీణ,పట్టణ జీవన శైలిలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి.

**గుక్కెడు నీటి కోసం..**

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆడబిడ్డలకు నీటి తిప్పలు తప్పాయి. తాగునీటికోసం మహిళలు బిందెలతో రోడ్డెక్కె పరిస్థితులకు చెక్ పడింది. గతంలో తాగునీటి కోసం బిందెలతో రోడ్లపై నిలబడి కొట్లాడే పరిస్థితులు చూశాం. రెండు వారాలు దాటినా కనీసం తాగడానికి కూడా నీళ్లు రాకుండేది. పండుగ పూట కూడా నీళ్ల కోసం క్యూలైన్‌లో నిలబడేది. పండగ పూట కూడా నీళ్ల బాధ తప్పేది కాదు. చుట్టాలుఇంటికి వచ్చినా ట్యాంకర్ నీళ్ల కోసం వేచి చేస్తూ గడిపిన రోజులు. ముఖం కడగాలన్న, స్నానం చేయాలన్న,బట్టలు ఉతకాలన్నా చుక్కలు కనిపించేవి.

**ఇదీ పథక స్వరూపం..**

మిషన్ భగీరథ పథకం కింద రూ.932కోట్లతో మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రిడ్ పనులు పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 396 కిలోమీటర్ల పైప్‌లైన్ కనెక్షన్‌ను దాదాపు వెయ్యి శాతం పెంచుతూ 3827 కిలోమీటర్ల పైప్ లైన్ ఏర్పాటు చేశారు. పట్టణ ప్రాంతాల్లో 203 కిలోమీటర్ల పైప్‌లైన్‌ను 885 కిలోమీటర్లు చేసి నీటి సరఫరా చేస్తున్నారు. 2018 నుంచి నీటి సరఫరా చేస్తున్నారు. గ్రామాల్లో అంతర్గత నీటి సరఫరా పనుల కింద రూ.284 కోట్లు మంజూరయ్యాయి. ఈమేరకు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం జిల్లాలో 1,58,134 నల్లాల ద్వారా నిరంతరంగా నీటి సరఫరా జరుగుతున్నది.

**2014కు ముందు 412 ట్యాంకులే..**

2014కు పూర్వం నీటి ట్యాంకులు కూడా అంతంత మాత్రమే. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో కేవలం 412 ట్యాంకులు మాత్రమే ఉండేవి. కరెంట్ కూడా సక్రమంగా లేకపోవడంతో ట్యాంకు నిండేది కాదు. తెలంగాణ - మిగతా2లో..

# మానవుడు నిరంతర విద్యార్థి..

ఎంత గొప్పవారికైనా కొన్ని విషయాలు తెలియవు..
గ్రూప్-2,3,4 శిక్షణ పొందుతున్న వారు శక్తి వంచనా లేకుండా చదవాలి..
నిరుపేదల కోసం గ్రూప్ ఉద్యోగాల కొరకు దూరదృష్టితో 33 జిల్లాలో 3నెలల ఉచిత శిక్షణ కేంద్రాలు..
రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు శక్తి వంచనా లేకుండా చదవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వల్లభ్‌నగర్ లో షెడ్యూల్ కులాల నిరుద్యోగ అభ్యర్థులకు గ్రూప్-2,3,4 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు నిరంతర విద్యార్థిగా ఉండాలని అన్నారు. అంతా తెలుసు అనుకోవడం తప్పు..ఇంకా నేర్చుకోవాలని అనుకున్న వారే గొప్పవారు అవుతామని తెలిపారు. ఎంత గొప్ప వారికైనా కొన్ని విషయాలు తెలియవని గ్రూప్ -2,3,4 శిక్షణ పొందుతున్న వారు శక్తి వంచనా లేకుండా చదవాలన్నారు. ఫలితాలు వచ్చిన తరువాత ఉద్యోగం రానివారు ఎవరు నిరాశ చెందవద్దని జీవితంలో అవకాశాలు కోసం నిరంతరం ప్రయత్నం చేయాలని సూచించారు. నిరుపేదల కోసం గ్రూప్ ఉద్యోగాల కొరకు దూరదృష్టితో 33 జిల్లాల్లో 3నెలల శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రూప్-2,3,4 ఉద్యోగాల శిక్షణకు వచ్చే విద్యార్థులను ఒరిజినల్ సర్టిఫికేట్లు కావాలని నిబంధన పెట్టొద్దని సూచించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి

గ్రూప్ ఉద్యోగాల వివిధ కారణాల చేత వారి సర్టిఫికేట్లు వివిధ సంస్థలలో ఉండే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అదనంగా శిక్షణ కోసం విద్యార్థులు వస్తే నా దృష్టికి తీసుకురావాలని వారి శిక్షణకు అయ్యే ఖర్చును నేను భరిస్తానని అన్నారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రతి రోజు స్వంత డబ్బులతో గుడ్డు, అరటిపండు అందిస్తానని ప్రకటించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి

శిక్షణకు వచ్చిన అభ్యర్థులకు పలు ప్రశ్నలు వేసి నగదు బహుమతులు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మార్కెట్ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, తదితరులుపాల్గొన్నారు. అనంతరం సింగిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శిక్షణ పొంది కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు క్వాలిఫై అయిన అలంపూర్ తాలూకా ఉట్కూరు వాసి ప్రీతిని మంత్రి అభినందించారు. అనంతరం నాగవరంలో వరి నాటే యంత్రం, వరి కోత యంత్రం షోరూమ్ ను మంత్రి ప్రారంభించారు.



మంత్రి నిరంజన్ రెడ్డి పూల మొక్కతో స్వాగతిస్తున్న గ్రూప్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు



విద్యార్థులకు నగదు బహుమతులను అందజేస్తున్న మంత్రి

# మన్యంకొండలో ఘనంగా వెంకటేశ్వరస్వామి ద్వితీయ ప్రభోత్సవం..

**- వైభవంగా అశ్వవాహనసేవ - ఉత్సవాలలో తగ్గని రద్దీ**



మన్యంకొండలో ప్రభోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



అశ్వవాహనంపై అలంకరణలో స్వామివారు

**దేవరకద్ర,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ద్వితీయ ప్రభోత్సవాన్ని మంగళవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్రఘట్టాన్ని తిలకించడానికి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చారు. రథోత్సవం జరిగిన మరుసటిరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో బాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండువలా నిర్వహించారు. అలాగే స్వామివారి అశ్వవాహనసేవ కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మన్యంకొండ స్వామివారి బ్రహ్మోత్సవాలు గతనెల 31న అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులోని ప్రధానఘట్టమైన రథోత్సవాన్ని కూడ ఇదివరకే అంగరంగవైభవంగా నిర్వహించారు.

**ఘనంగా ద్వితీయ ప్రభోత్సవం..**

మన్యంకొండ ఉత్సవాలలో భాగంగా స్వామివారిని మెట్లమార్గం గూండా శోహాయమానంగా అలంకరించిన -మిగతా2లో..

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..

- ప్రెస్ అకాడమీకి రూ.42కోట్లు సంక్షేమ నిధులు మంజూరు
- రాష్ట్ర అబ్కారీ, క్రీడలు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్



4లో

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే పేదల కష్టాలు తొలుగుతాయి..

**కాంగ్రెస్ పార్టీ నాయకుల ధీమా..**



**అమరచింత, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేదలు పడుతున్న కష్టాలు తొలిగిపోతాయని నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశంపేట నాగరాజు గౌడ్, పీసీసీ సభ్యులు కె.ప్రశాంత్ రెడ్డి, అయూబ్‌ఖాన్ విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన హత్ సే హత్ జోడో పాదయాత్రకు మద్దతుగా ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలో ఖానాపూరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి కరపత్రాలు పంచుతు కాంగ్రెస్ హాయంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఖానాపురం గ్రామానికి ఇప్పటి వరకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వడం లేదని కాంగ్రెస్ నాయకులకు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా బీడీ పని చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని బీడీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలు, రైతులకు రుణమాఫీ చేస్తామని నాయకులు ప్రజలకు మనోధైర్యం తెలిపారు. అనంతరం ఖానాపురంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, పరమేశ్వర్, నల్గొండ శ్రీను. ఖానాపురం రవీందర్, పి.విష్ణు, మాజీ ఎంపీటీ మహంకాళి విష్ణు, ఎస్.ఎమ్ అరుణ్ కుమార్, కె,కె.మహిందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనులు పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్..



**వనపర్తిటౌన్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు 30వ వార్డులె స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ పరిశీలించి దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం రానున్న 50ఏళ్ల వరకు తాగునీటి కొరత లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికను ఆలోచించి రూ.330కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో మిషన్ భగీరథ పైప్ లైన్లు, ట్యాంకులను డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్స్ మంజూరు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా వనపర్తి పట్టణంలో 82 కీమీ పైప్ లైన్ లను, 5ఓవర్‌హెడ్ ట్యాంకులను, 2జీఎల్ఆర్ వాటర్ ట్యాంకుల పనులు పూర్తి కావచ్చాయని పూర్తయిన పైప్‌లైన్ లకు లింకులు కలిపే పని ప్రస్తుతం జరుగుతుందని అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్‌ల కోసం పోయినా రోడ్లను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాలతో గతంలో లేని విధంగా ఎంతో నాణ్యతతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా పట్టణానికి ఒక నూతన శోభ వచ్చిందని తెలిపారు. సీసీ రోడ్లు వనపర్తి సివిల్ హాస్పిటల్ నుండి హనుమాన్ టేకిడి వరకు, జంగిడిపురం ఆర్చి నుండి నాగవరం వరకు, హైస్కూల్ ఎదురు నుండి పీర్లగుట్ట వరకు, పాత రిజిస్టర్ ఆఫీస్ నుండి, టెలిఫోన్ ఎక్స్చేంజ్ వరకు, అంబేద్కర్ చౌరస్తా నుండి తాళ్ల చెరువు మీదుగా హరిజన్‌వాడ వరకు సీసీ రోడ్లు పూర్తి చేయడం జరిగిందని మిగతా రోడ్లను కూడా రిపేరు చేసి పూర్తి చేస్తారని తెలిపారు. వనపర్తి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గట్టుకాడుపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు..



**జల్లాఘణపురం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్టుకాడిపల్లి అంజనగిరి క్షేత్రంలో స్వయంభుగా వెలసిన అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో 7వ తేదీ సందర్భంగా మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గత సంవత్సర కాలం నుండి వందలాది మంది భక్తులు ప్రతి నెల 7వ తేదీన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తూ స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు. తిరుమల ఏడుకొండల్లో వెలసిన శ్రీనివాసునికి ప్రతి రూపంగా ప్రతి నెల 7వ తేదీన తిరుపతికి వేలాదిమంది భక్తులు దర్శనం నిమిత్తం వెళ్తుంటారు. అదే విధంగా గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకొని భక్తులు భక్తి తన్మయత్వం పొందుతారు. స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి ప్రవచనాలు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని ఎంచుకొని భక్తితో జీవితాన్ని కొనసాగించాలని వేద పండితులు ఆకాంక్షించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అర్చకులు చేసిన నైవేద్య ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. దినదినం వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహారించాలని పూజారులు ఆకాంక్షించారు. ఆలయ ఆవరణలో భక్తుల తాకిడికి గోవింద నామస్మరణం అంబరాన్ని అంటింది. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు కావడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యా నాయక్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర రావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ లక్ష్మారెడ్డి, సర్పంచ్ దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు రాజప్రకాష్ రెడ్డి, బీచుపల్లి యాదవ్, శేషాచార్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ అత్యధికంగా వైద్య,విద్య కొరకు నిధులు కేటాయించింది..

**చిమనగుంటపల్లి గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్‌రెడ్డి**



**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** వనపర్తి మండలం చిమనగుంటపల్లి. చిట్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన శరీరంలో కన్ను అత్యంత కీలకమని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసుకోవాలని, దృష్టిలోపం ఉన్నవారికి పరీక్షలు నిర్వహించిన అనంతరం కంటి అద్దాలను అందించడం జరుగుతుందని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ అత్యధికంగా విద్య, వైద్యం కొరకు చాలా నిధులు కేటాయించిందని తెలిపారు. ప్రజలందరు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని సూచించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేదరికం నుండి ప్రజలు బయటపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, హెల్త్ ఆఫీసర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి..

**జడ్పీటీసీ హనుమంత్ రెడ్డి, సర్పంచ్ జయలక్ష్మీ**



**ఇటిక్యాల, ఫిబ్రవరి07 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అందత్వం లేని రాష్ట్రంగా తయారు చేసేందుకుగాను కంటి చూపులతో ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా కళ్ల అద్దాలు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తుందని గ్రామాలలో కొనసాగుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ హనుమంత్ రెడ్డి, మునగాల గ్రామ సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి ప్రజలకు వివరించారు. మంగళవారం మండల పరిధిలోని మునగాల గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలోనే ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందని 18 సంవత్సరాలు పైబడిన వారంతా తమ ఆధార్ కార్డును వెంట తీసుకొచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని అక్కడే రీడింగ్ అద్దాలు వెంటనే ఇస్తారని అలాగే అవసరమైన వారికి ఆన్‌లైన్ లో నమోదు చేసి ఆర్డర్ పంపిస్తారని కళ్లద్దాలు వచ్చిన వెంటనే వైద్య సిబ్బంది వారికి పంపిణీ చేస్తారని అన్నారు. ఇప్పటికే మండలంలోని 3గ్రామపంచాయితీలలో కంటి వెలుగు కార్యక్రమం పూర్తయిందని మండల పరిధిలోని ప్రజలంతా కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు డా.జ్ఞాని, పంచాయితీ కార్యదర్శి బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, చంద్రహాస్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ పుష్పలత, ఏఎన్ఎమ్ లు ఎలిజబెత్,, స్వరూపరాణి, ఆప్తాలమిక్ టెక్నిషియన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా ప్లాట్‌లో కరెంట్ టవర్లు వెయ్యొద్దు..



అధికారులతో వాగ్వదం చేస్తున్న దృశ్యం

**జడ్చర్ల, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన మహమ్మద్ ఇసాక్ తండ్రి మహమ్మద్ జాఫర్ గత కొన్ని సంవత్సరాల క్రితం జడ్చర్ల మండలం బురెడ్డిపల్లి గ్రామ శివారులో సర్వే నెం.131లో ఎకరం భూమి కొనుగోలు చేశాడు. గతంలో జాతీయ రహదారి వెడల్పులో భాగంగా ఉన్న ఎకరం భూమిలో 12 గుంటల భూమి పోవడంతో మిగిలిన 28 గంటల భూమికి ఈ మధ్యనే ప్లాట్లుగా చేయడానికి నాలాకు ధరఖాస్తు చేసుకోగా రెవెన్యూ అధికారులు నాలా అనుమతి ఇచ్చారు. 3388చదరపు గజాల నాలా అనుమతితో ఉన్న భూమిలో ఎలాంటి సమాచారం లేకుండా 400 కేవీ హైటెన్షన్ లైన్ ట్రాన్స్ మిషన్ ఆఫ్ తెలంగాణ అధికారులు 3388 చ॥గజముల స్థలంలో దౌర్జన్యంగా 400 కేవీ టవర్ నిర్మాణం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. బాధితులు ఈ విషయంపై హైకోర్టులో ప్రతి వాదులుగా జిల్లా కలెక్టర్, ట్రాన్స్ కో అధికారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిలను చేర్చూతూ పిల్ ధాఖలు చేశారు. ఆశ్రయించిన వివాదంలో అధికారులు తమ వాదనలో ఇట్టి స్థలంలో ఎలాంటి పనులు చేయడం లేదని హైకోర్టుకు తెలిపారు. వివాదం కోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికి ట్రాన్స్‌కో అధికారులు గుత్తేదారులు కలిసి అక్రమంగా ఈ స్థలంలో టవర్ నిర్మాణం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని బాధితులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న బాధితులు మంగళవారం భూ యజమానికి, ట్రాన్స్‌కో అధికారులతో వాగ్వాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి జడ్చర్ల తహసీల్దార్ లక్ష్మీనారాయణ, జడ్చర్ల సీఐ రమేష్‌బాబు, రూరల్ సీఐ జమ్ములప్ప, ఎస్ఐ లెనిన్‌తో పాటు పోలీస్ సిబ్బంది అందరు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో చర్చల అనంతరం అక్కడ తాత్కాలికంగా పనులు నిలిపివేశారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ ప్రభుత్వమే మాకు అన్ని రకాల అనుమతులు ఇచ్చి మళ్లీ ఈ భూమిలో అన్యాయంగా టవర్లు వేయడమేమిటని వాపోతున్నారు. మాకు మిగిలిన ఈ కొద్ది స్థలాన్ని కాపాడి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



పత్రాలను చూయిస్తున్న బాధితులు

# వనపర్తిలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ సమస్యలపై పోరాడుతున్న అఖిలపక్ష ఐక్యవేదిక..

**అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

**వనపర్తిటౌన్, ఫిబ్రవరి07 ప్రభాతవార్త:** 3సంవత్సరాల నుండి వనపర్తిలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ పలు సమస్యలపై పోరాడుతున్నామని అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యవేదిక ప్రజల్లో ఉందని వచ్చే సాధారణ ఎలక్షన్‌లో నిలబడే అభ్యర్థుల గుణగణాలు ప్రజలకు చెబుతున్నామన్నారు. వనపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్న వారిలో ఎవరిని ఎన్నుకోవాలో సూచన చేస్తామని తెలిపారు. అచలపక్ష పక్యవేదిక మండలాల్లో వేసిన కమిటీలతో వారి సూచనలు పల్లె పల్లెకు వెళ్లడానికి నిర్ణయించామని తెలిపారు. ప్రజల కోరిక మేరకు మార్చి మొదటి వారం నుండి పల్లె పల్లెకు అచలపక్ష ఐక్యవేదిక అనే నినాదంతో వెళ్తూ అక్కడ కలిసి వచ్చే నాయకులనుకమిటీలుగా వేస్తూ వారి పేర్లు ఎక్కడ చెప్పకుండా సీక్రేట్ కమిటీలుగా వేస్తూ అవసరం ఉన్నప్పుడు వారందరిని కలుపుకుపోయే విధంగా తీర్మానం చేశామని తెలిపారు. పల్లె పల్లెకు, గడప గడపకు అచలపక్ష ఐక్యవేదిక చేరుతుందని అన్నారు. దానికి అనుగుణంగానే 9మండలాల కమిటీలు విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు పడుతున్న కష్టాలను ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను, పల్లెల్లో జరుగుతున్న ఆక్రమణలను అడిగే వారు లేక కంచె చేను మేసినట్లు కొందరు ప్రజాప్రతినిధులు చేసే ఆగడాలను అడిగేవారు లేరని ఆయన విమర్శించారు. ప్రజలు పడుతున్న కష్టాలను నష్టాలను బయటపెట్టడానికి మండల కన్వీనర్ లు నిర్ణయించామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 69మంది కమిటీ సభ్యులతో పాటు కొత్త సభ్యులను చేర్చుకొని వారిద్వారా ప్రతి సమస్యపై పోరాటం చేస్తామని తెలిపారు. అక్రమాలు చేసే వారి అక్రమాలను ఎండగట్టే విధంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేష్, జానంపేట రాములు, నందిమల్ల చంద్రమౌళి, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, రమేష్, రాజనగరం రాజేష్, వైఎస్ఆర్‌టీపీ సతీష్ పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో ఏకకాలం రుణమాఫీకి నిధులు పెంచాలి..

**రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి డి.బాల్‌రెడ్డి, పరమేశ్వర ఆచారి..**



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ బడ్జెట్‌పై రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి , కార్యదర్శి పరమేశ్వర ఆచారి మాట్లాడుతూ 2023-24 రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయానికి రూ.26,831 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించినప్పటికీ ప్రభుత్వ వ్యయ వాల్యూమ్ -2లో వ్యవసాయానికి రూ.20,890కోట్లు మాత్రమే కేటాయించబడ్డాయని అన్నారు. ఆర్థిక మంత్రి చెప్పిన పద్దు పరిశీలించిన అందులో రైతుల రుణమాఫీ కి రూ.6,385కోట్లు కేటాయించారని తెలిపారు. రూ.1లక్ష లోపు రుణాలు మాఫీ చేస్తామని 2018 ఎన్నికల్లో హామీ ఇచ్చారని ఈ నిధులతో రైతుల రుణాలు మాఫీ కావని ఇప్పటికే అనేక జిల్లాల్లో రైతులు డిఫాల్టర్లుగా మారారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏక కాలంలో రుణమాఫీ నిధులు పెంచి, రైతు బంధుకు రూ.15,075 కోట్లు, రైతు భీమా రూ.1,589 కోట్లు కేటాయింపు చూపారని ఈ3 పద్దులు మొత్తం రూ.23,049 కోట్లకు చేరుకుందని అన్నారు. ఇక మిగిలింది రూ.3,332కోట్లు మాత్రమేనన్నారు. ఈ బడ్జెట్‌లో పరిశోధనలకుగాని, ప్రకృతి వైపరీత్యాల పరిహారం చెల్లింపుకుగాని, హార్టికల్చర్ అభివృద్ధికి గాని పెద్దగా కేటాయింపులు లేవని అన్నారు. ఆయిల్ ఫామ్ తోటల పెంపుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి లక్షల ఎకరాల్లో వేయిస్తామని రైతులకు 50%నుండి90% రాయితీ ఇస్తామని ప్రకటన చేసి దానికి తగిన నిధులు కేటాయించలేదని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర్ణం 171.20లక్షలు కాగా వాస్తవంగా సాగైంది 194.86లక్షల ఎకరాలు కాగా ఇందులో 82% సన్న చిన్నకారు రైతులున్నారని అన్నారు. కౌలు రైతులకు ఏ పథకం ప్రకటించలేదనిచ ఈ బడ్జెట్ లో ఆ ప్రతిపాదనలు లేవని అన్నారు. కోతులు, పందులు, ఎలుకలు, అడవీ జంతువుల బెడద వలన లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. నాణ్యతలేని విత్తనాల వలన ఏటా 4,5లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని అన్నారు. పంటల భీమాను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలని పై పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ బడ్జెట్ ను రెట్టింపు చేయాలని లేని పక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# మన్యంకొండలో ఘనంగా వెంకటేశ్వరస్వామి ద్వితీయ ప్రభోత్సవం..

**మొదటి పేజీ తరువాయి భాగం...**



అశ్వవాహనంపై అలంకరణలో స్వామివారు

అశ్వవాహనంపై తేరుమైదానానికి పెద్దఊరేగింపుతో కాడగాల వెలుతురు, మిరుమిట్లు గొలిపే టపాసుల మధ్య స్వామివారిని భ్యాండు, సన్నాయివాయిద్యాల మధ్య హరినామస్మరనల మధ్య తేరుమైదానానికి తీసుకవచ్చారు. అనంతరం వివిధ రకాలపూలు, రంగురంగు విధ్యుత్‌బల్బులతో సర్వాంగసుందరాంగా అలంకరించిన ప్రభవాహనంపై ఉంచి ప్రభోత్సవాన్ని ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారి ప్రభవాహనాన్ని లాగడానికి పోటీపడ్డారు. దీంతో దేవస్థానం పరిసరాలు జనసంద్రాన్ని తలపించాయి. ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ప్రభోత్సవం సందర్భంగా సర్ణాభరణ అలంరణలో స్వామివారు తేరుమై దానంలో ప్రభవాహనంపై ఊరేగుతూ భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారిని వివిధ బంగారు ఆభరణాలు, గులాబి పూలమాలల మధ్య మెరసిపోయారు. ఈ నయనానందకర సుందరదృశ్యాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకించి పోయారు. ఈ సందర్భంగా భక్తులు చేసిన దైవనామస్మరణతో మన్యంకొండ తేరుమైదానం మారుమొగింది. అనంతరం స్వామి వారిని మళ్ళీ అశ్వవాహనంపై గర్భగుడిలోకి తీసుకెళ్ళి అక్కడ వివిధ పూజలతో పాటు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మన్యంకొండ ఉత్సవాల సందర్భంగా దేవస్థానానికి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలిరావడం కొనసాగుతూనే ఉంది. స్వామివారికి ప్రీతిపాత్రమైన దాసంగాలను సమర్పించారు. మరికొంతమంది తలనీలాలు సమర్పించారు.



ఉపవాసదీక్షలు విడుస్తున్న భక్తులు



మన్యంకొండలో భక్తుల రద్దీ

## జేఈఈ మెయిన్స్ తొలి విడత ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ..



రాత్లావత్ రమేష్



అంగోత్ పవన్



శివకుమార్

**పెద్దమందడి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** జేఈఈ మెయిన్స్ తొలి విడుత ఫలితాల్లో పెద్దమందడి ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులు ప్రతిభను చాటారు. రాత్లావత్ రమేష్ 91%, అంగోత్ పవన్ 82%, మూడావత్ శివ కుమార్ 69% లతో విద్యార్థులు ప్రతిభ చాటడం చాలా సంతోషకరమని పెద్దమందడి ట్రైబల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కె.తిరుపతయ్య, వైస్ ప్రిన్సిపల్ పి.జ్యోతి ఫిజికల్ డైరెక్టర్ వి.ఆంజనేయులు, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు.

## కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాలి..

**బీజేపీ మండల అధ్యక్షుడు కుర్వ హరీష్**



**అమరచింత, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజ లకు తెలపాలని అమరచింత మం డల బీజేపీ అధ్య క్షుడు కుర్వ హరీ ష్ కార్యకర్తలను కోరారు. మంగళ వారం అమరచిం త మండల పరిధిలోని క్రిష్టంపల్లి గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం బూత్ కమిటీల అధ్యక్షులు, శక్తియాప్ కేంద్రాలు బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే బీజేపీ కార్యకర్తలు, నాయకులు బీజేపీ పార్టీ విజయానికి కంకణబద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్యామభాస్కర్, మరాటి అశోక్.మల్లారెడ్డి, తులసిరాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అధికారి పుష్పలత..



**వీపనగండ్ల, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో కంటి వెలుగు శిబిరం ముమ్మరం గా సాగుతున్న సమయంలో ఆక స్మాత్తుగా కంటి వెలుగు నాన్యత అధికారి పుష్పలత ప్రభుత్వ హాస్పిట ల్ ను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ప్రతి ఒక్క డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసినప్పుడు తప్పులు లేకుండా చూసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం రికార్డు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా.రాజశేఖర్, డా.భాగ్య శ్రీ, వివిధ కంటి వెలుగు టీం, ఏఎన్ఎమ్, ఆశ కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

**మిషన్ భగీరథతో..**

## పల్లెపల్లెకు నీళ్లు..!

**మొదటిపేజీ తరువాయి భాగం...**

ఏర్పాటుకు పూర్వం కేవలం 30వేల నల్లా కనెక్షన్లు మాత్రమే ఉండేవి. మిషన్ భగీరథ ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు లక్షా60వేల వరకు నూతన నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా జరుగుతున్నది.

**రెండు వారాలు కాదు..రోజూ నీళ్లు**

పాలమూరులో తాగునీటి పరిస్థితి తలుచుకుంటే దుక్క వస్తుండే. గత పాలకుల నిర్లక్ష్యంతో కనీసం గుక్కెడు తాగునీటికి కూడా పట్టణవాసులు నోచుకోలేదు. 2014లో ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు ఆడబిడ్డల కన్నీటి వ్యథలు ఎన్నో విన్నా. నీళ్ల కోసం ట్యాంకర్లు పబ్లిక్ నల్లా వద్ద పదుల సంఖ్యలో క్యూలైన్లు ఉండేది. మన పక్కనే కృష్ణా జలాలు పారుతున్నా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం అంటే గత పాలకులు ఎంత వివక్షకు గురిచేశారో అర్థం చేసుకోవచ్చు. ఎత్తు పల్లాలు అంటూ నీళ్లు నిలువవంటూ ఎన్నో కథలు చెప్పి మన నీళ్లను దోచుకుని దాచుకున్నారు. ఎన్నికలప్పుడు మా ఆడపడుచులకు ఒక్కటే హామీ ఇచ్చిన. ఇచ్చిన మాట ప్రకారమే నీళ్లిచ్చినం. ఇప్పుడు ఎక్కడైనా నీళ్ల కోసం బిందెలతో రోడ్లపైకి వస్తున్నారా.. మాది చేతల ప్రభుత్వం. రెండు వారాలకు నీళ్లివ్వడం కాదు.. నేడు ప్రతి రోజూ నీళ్లిస్తున్నాం.

– వీ శ్రీనివాస్ గౌడ్, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వివిధ కాలనీల్లో సీసీ రోడ్ల పనులకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యంతో కలిసి ఎమ్మెల్యే జైపాల యాదవ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పట్టణంలోని ప్రేమ చావారి గల్లీ నుంచి ఈఎన్ఎస్ఎఆర్ స్కూల్ వరకు, దేవరకొండ రోడ్డు నుంచి జగతయ్య రైస్ మిల్లు వరకు, హనుమాన్ టెంపుల్ ముందు భాగంలో, పాత మసీద్ నుంచి కమ్యూనిటీ టాయిలెట్స్, రఘుపతిపేట రోడ్డు వరకు, శివాజీ చౌరస్తా నుంచి ఆకుల డబ్బా వరకు, ఏ టూ జెడ్ మెడికల్ హాల్ నుంచి వెంక టేశ్వరస్వామి దేవాలయం వరకు, మహబూబ్‌నగర్ రోడ్డు నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు సీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్లు బాలునాయక్, గోరటి శ్రీనివాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు షానవాజ్ ఖాన్, కుడుముల మనోహర్‌రెడ్డి, బావండ్ల మధు, మక్బూల్, రాము, జంగయ్య తదితరులు ఉన్నారు.

## క్లాస్‌మేట్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులుగా బాదం రాఘవేందర్



క్లాస్‌మేట్ క్లబ్ నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మంగళ వారం క్లాస్‌మేట్ క్లబ్ డివిజన్ కమిటీని రాష్ట్ర కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, పూర్వపు అధ్యక్షులు శోభన్‌బాబుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన క్లాస మేట్ క్లబ్ అధ్యక్షులుగా బాదం రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా శివ్వ శ్రీని వాసులు, కోశాధికారిగా పోరెడ్డి రాజేందర్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో క్లాస్‌మేట్ క్లబ్ జిల్లా కార్యదర్శి లక్ష్మి నరసింహారావు, ఉపాధ్యక్షులు నర్సి రెడ్డి, శ్రీధర్, కృష్ణయ్య, సభ్యులు అశోక్, రమేష్, వెంకటేశ్వర్లు, కిషన్ తదితరులు ఉన్నారు.

## నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని సన్మానించిన సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి



నూతన ప్రెస్‌క్లబ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** వెల్దండ మండల నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూప తిరెడ్డి, ఆర్యవైశ్యమహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తిర్మన్‌దాసు నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి పూరి రమేష్‌లతో పాటు ప్రెస్‌క్లబ్ కమిటీని శాలువాలతో సన్మానించి అభినందించారు. ఉప సర్పంచ్‌లు రాజునాయక్, నర్సింహ్మ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్‌లు నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని సన్మానించా రు. కార్యక్రమంలో క్యాసారపు వెంకటయ్య, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య, మాసుల బాలరాజు, రవిగౌడ్, వెంకటేష్ ముదిరాజ్, దేవేందర్ ముదిరాజ్, సమీర్ అహ్మెద్ షేక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## శివలింగానికి మహాన్యాస రుద్రాభిషేకం



**దేవరకద్ర, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పుట్టపల్లిలోని శివాల యంలో మంగళవారం శివ లింగానికి మహాన్యాస రుద్రాభిషే కం పూజ కార్యక్ర మాన్ని ఘనం గా నిర్వహించారు. శివస్వాముల ఆధ్వర్యంలో పూజారి మఠం సూరేశ్‌స్వామి ఈ పూజ నిర్వ హించారు. ఈ సందర్భంగా శివ లింగాన్ని అలంకరించి సాంప్రదా యరీతిలో పలు పూజలు నిర్వహించారు. రుద్రం, నమకం, చమకంలతో మహాన్యాస అభిషేకం నిర్వహించారు. గణపతిపూజ, పార్వ తిదేవి, గౌరిపూజ లను నిర్వ హించారు. గ్రామదేవతలకు కాయకర్పూర పూజ నిర్వహించారు. లింగాష్టకం, శివాష్టకం, బిల్వాష్టకం, శరణుగోశతదితర పూజలు నిర్వహించారు. శివస్వాములతోపాటు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనఖీ చేసిన సర్పంచ్



**దేవరకద్ర, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్లలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచ్ స్వప్నకిషన్ రావు అకస్మిక తనఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలోని సమస్యలను ఆమె అడిగి తెలుసు కొన్నారు. అలాగే వండిన వంటకా లను సర్పంచ్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలి నరసింహ్మలు, అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మీ, ఆయా రిజ్వాన పాల్గొన్నారు.

## వివాహవేడుకల్లో ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీనివాసగార్డెన్‌లో మంగళవారం జరిగిన పేరూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఖలీల్ కొడుకు వలిమా వివాహవేడుకల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, నాయకులు దోకూర్ నరేందర్‌రెడ్డి, ఉమ్మిగారి వెంకటేశ్, ఉప్పరిసత్యం, బీసు శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వంలో తండాలకు మహర్దశ

### - కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాండలకు మహర్దశ చేకూరిందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండలం రాఘాయిపల్లి గ్రామ పంచాయతీలో నాగురావుపల్లి తాండ లో నూతన సీసీ రోడ్డు పనులకు సింగిల్‌విండో డైరెక్టర్ నాగులు నాయక్, ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్‌లతో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా తండాలో మా పాలన అనే నినాదాన్ని సీఎం కేసీఆర్ నేరవేర్చారని, నూతన తాండాలను గ్రామ పంచాయ తీలుగా ఏర్పాటు చేసి అధిక నిధులు కేటాయించడంతో తండాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీ పీ శాంతిగోపాల్‌నాయక్, సర్పంచ్ బక్యనాయక్, నాయకులు జైపాల్ నాయక్, రాములు, బాల్ చెన్నయ్య, గోపాల్, చెంద్యా, భీమాతో పాటు తదితరులు ఉన్నారు.

# పశు ఆరోగ్యమే పల్లె సీమల సౌభాగ్యం

### -పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డా॥జి.వి.రమేష్



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డా॥జి.వి.రమేష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** గ్రామాల్లో పశు సంపద ఆరోగ్యంగా ఉన్నప్పుడే పల్లె సీమలు సిరిసంపదలతో తుల తుగుతాయని జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డా॥జి.వి.రమేష్ పేర్కొన్నారు. పెంట్లవల్లి మండలం కొండూర్ గ్రామంలో పశువైద్య శిబి రాన్ని పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డా॥జి.వి.రమేష్ ప్రారంభించి రైతులనుద్దేశించి మాట్లాడారు. జిల్లాలో పశువైద్య శిబిరాలను విరివిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరాల్లో అనారోగ్యంగా ఉన్న పశు వులకు చికిత్స, ఎదకు రాని పశువులను పరీక్షించి అవసరమైన మందుల పంపిణీ, దూడులకు నత్తల నివారణ మందులు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 89 పశువైద్యశాలలు, 61 గోపాలమిత్ర కేంద్రాల్లో ఘనీకృత వీర్యం ఎల్లప్పుడు అందుబాటులోఉంటుందన్నారు. ఉచిత పశువైద్య శిబి రంలో ఎదకు రాని పశువులు, గర్భకోశ వ్యాధులు, ఇతర వ్యాధులు ఉన్న 95 పశువులకు చికిత్సలు చేశారు. 400 గొర్రెలకు మందుల పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో అదిత్యవర్మ, యాదగిరి, సిబ్బంది శివ ప్రసాద్, వెంకటేష్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రతి గడపకు హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్ర



హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** ఏఐసీసీ మరియు పీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా హత్ సే హత్ జోడో అభియాన్ పాద యాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ మండలం శ్రీపూర్ గ్రామంలో హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్రను మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగం శశి ధర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్‌రెడ్డి మాట్లా డుతూ దేశ చరిత్రలో ఎన్నడు లేనటువంటి, ఎప్పుడు చూడని కనీ, విని ఎరుగని విధంగా రాహుల్‌గాంధీ చేపట్టినటువంటి భారత్ జోడో పాద యాత్ర చరిత్రలో నిలిచిపోయుటువంటి యాత్ర అని పేర్కొన్నారు. దేశం లో విభజించి పాలించే ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్క రితో ప్రేమ, స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి జీవించి దేశ ప్రజలందరు ఏకతాటిపై నడవాలని రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. భారత్ జోడో పాదయాత్ర యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేసేలా హత్ సే హత్ జోడో అభియాన్ అని ప్రతి వీధికి, ప్రతి ఇంటికి, ప్రతి గడపకు తెలియజేసేలాకార్యక్రమాన్ని ప్రారంభించినట్లుతెలిపారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# మత సామరస్యాలకు ప్రతీక జీడిపల్లి దర్గా ఊర్సు ఉత్సవాలు

### -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



దర్గాలో ప్రత్యేక ఫాతిహాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మత సామరస్యాలకు ప్రతీక జీడిపల్లి దర్గా ఊర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలోని హజరత్ సయ్యద్ సుల్తాన్ షా వలీ దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. దర్గాపై దట్టీలు, పూల మాలలు సమర్పించి ఫాతిహాల్లో పాల్గొన్నారు. ఊర్సు ఉత్సవాలకు విచ్చే సిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని దర్గా నిర్వాహకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని దర్గాల వద్ద ఊర్సు ఉత్స వాలు నిర్వహించడం ప్రతి ఏటా అనవాయితీగా వస్తుందని ఆయన పేర్కొ న్నారు. ఊర్సు ఉత్సవాల్లో కుల మతాలకు అతీతంగా అందరు కలిసి నిర్వహించుకోవడం శుభ సూచికమని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, గ్రామస్తులు శంకరయ్య, వెంకటయ్య, ఎల్లయ్య, అంజి, కృష్ణారెడ్డి, బందిగయ్య, మహేష్, రాజు, బచ్చయ్య, ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్, హసన్, షఫీ, శ్రీనునాయక్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఉత్తమ యువజన సంస్థ అవార్డు అందుకున్న శివకుమార్



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శివకుమార్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందంకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గత 10 సంవత్సరాల నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో చైతన్యం చేపడుతున్నందుకు భారత ప్రభుత్వం, యువజన సర్వీసుల, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెహ్రు యువ కేంద్రం ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా వారు ప్రతి సంవత్సరం జిల్లాలో యువజన సంఘాల సేవలకు గుర్తింపుగా అందించే ప్రతిష్టాత్మకంగా జిల్లా స్థాయి ఉత్తమ యువజన సంఘ సంస్థ అవార్డు 2022-2023ను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ చేతుల మీదుగా నూతన కలెక్టరేట్ భవన్‌లో శివకుమార్ అందుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాలు విరివిగా చేప ట్టాలని, అప్పుడే దేశాభివృద్ధి ముందుకు సాగుతోందన్నారు. రాబోయే తరానికి ఒక మంచి దారిని అందిస్తామని, సేవా బృందం కార్యక్రమాలు చాలా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యువజన అధికారికోటానాయక్, సేవాబృందం సభ్యులు లక్ష్మి నర్సింహ్మ ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం

### ● బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి ● గోళి సమక్షంలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పలువురు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ దేశ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పలు మండలాలకు చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వెల్దం డ మండల కేంద్రంలోని నారాయణపూర్ గ్రామంలోని ఆయన నివాసంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోళి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాన న్నారు. కులమతాలకతీతంగా ప్రజలందరిని కలుపుకొని పోతానని, జీవి తం ఉన్నంత వరకు వారి కష్టాసుఖాల్లో భాగస్వాముడిని అవుతానని పేర్కొనా న్నరు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యం తో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరు స్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోరటి శ్రీనివాస్, అంజి నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, సుభాష్, చంద్రశేఖ ర్‌రెడ్డి, రూపం వెంకట్‌రెడ్డి, శివకుమార్, రాజేష్, సుమన్‌నాయక్, గణేష్, శ్రీరాములు సతీష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# ఘనంగా రమాబాయి అంబేద్కర్ 125వ జయంతి వేడుకలు



**కల్వకుర్తి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శులు కనుక భారతి ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ 125 జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్య క్షులు రావుల శ్రీనివాసులు, నియోజకవర్గ అధ్యక్షులు ఎనుగొండ నరేందర్‌లు హజరై రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సామ బాలరాజు, పట్టణ అధ్యక్షులు సామ నాగ రాజు, పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు ఎనుగొండ నవ్యశ్రీ, పట్టణ ప్రధాన కార్యదర్శి అజయ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు స్టడీమెటేరియల్ పంపిణీ



**దేవరకద్ర, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దేవరకద్రలోని ప్రభుత్వ బాలికల ఉన్న త పాఠశాలలో మంగళవారం పదవతరగతి విద్యార్థినిలకు బీఆర్ఎస్ నాయకులు స్టడీమెటేరియల్(ఆల్‌ఇన్‌వన్) పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం స్వర్గీయ ఆల రఘుపతిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వీటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. మారిన పరీక్షపేపర్లను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఆల ప్రత్యేకంగా పదవతరగతి విద్యార్థుల కోసం ఈ స్టడీమెటేరియల్(ఆల్‌ఇన్‌వన్) తయారు చేయించారు. పాఠశాల లోని దాదాపు 130 మంది విద్యార్థినిలకు ఈ స్టడీమెటేరియల్‌ను అంద జేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినసింహ్మారెడ్డి, మాజీ అధ్య క్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్‌ల అధ్వర్యంలో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. స్టడీమెటేరియల పంపిణీ చేసినందుకు ఈ సంద ర్భంగా విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయులు, నాయకులు ఎమ్మెల్యే ఆలకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మిగారి వెంకటేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాలరాజు, బీసు శ్రీనివాస్‌రెడ్డి, కొండల్, శ్యాం, గోపాల్, కురు మూర్తిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి పాదయాత్రలో ప్రదీప్‌కుమార్‌గౌడ్



రేవంత్‌రెడ్డితో పాటు పాదయాత్రలో ప్రదీప్‌కుమార్‌గౌడ్

**దేవరకద్ర, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ఏఐసిసి ఆదేశానుసారం రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న రెండవరోజు మంగళవారం జరిగిన పాద యాత్రలో దేవరకద్ర నియోజకవర్గ సీనియర్ నాయకుడు టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. మేడారంలో సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని రేవంత్‌రెడ్డి హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రను ప్రారంభించారు. ఈ యాత్రలో ప్రదీప్‌కుమార్‌గౌడ్ కూడ పాల్గొని సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని రేవంత్‌రెడ్డితో పాటు యాత్రతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని రేవంత్‌రెడ్డికి ప్రదీప్‌కుమార్‌గౌడ్ వివరించారు. అక్కడ జరిగిన పలు సమావేశాలలో కూడ ప్రదీప్‌కుమార్‌గౌడ్ ప్రసంగిం చారు. పలువురు నాయకులతో కూడ ఆయన పలు విషయాలను చర్చిం చారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ యంపీ మలు ల్లరవి, మాజీ ఎమ్మెల్యే వేంనరేందర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు జంగయ్య యాదవ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి, దేవర కద్ర నియోజకవర్గ నాయకులు నారోత్తంరెడ్డి తదితరలు పాలొన్నట్లు ప్రదీప్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

## నేడు మన్యంకొండలో పశువుల వేలంపాట

**దేవరకద్ర, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** మన్యంకొండ దేవస్థానం వద్ద బుధ వారం దేవస్థానానికి భక్తులు సమర్పించిన పశువులు(కోడెదూడలు)ల వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్ కుమార్, ఈఓ శ్రీనివాసరాజులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మో త్సవాల సందర్భంగా చాలా మంది దేవస్థానికి పశువులు(కోడెదూడలు) సమర్పించడం జరిగిందన్నారు. మన్యంకొండ శ్రీ అలివేలుమంగతాయారు దేవస్థానం వద్ద ఈ వేలంపాట నిర్వహిస్తున్నామన్నారు. కావున ఆసక్తి ఉన్న వారు ఈ వేలం పాటలో పాల్గొనాలని వారు కోరారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**మూసాపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులైన తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్, ఆర్జేడీ గా బి.వైష్ణవి, కలెక్టర్ గా లక్ష్మీనారాయణ, డీఈఓ గా ప్రసన్న, ఎంఈఓ గా శ్రావణి, ఉపాధ్యాయులుగా 45మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్య క్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, స్కూల్ చైర్మెన్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

**కోయిల్‌కొండ, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంకిల్ల గ్రామం లో వేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను మండల అభివృద్ధి అధికారి జయరాం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ఎన్.ఆర్ ఈజీఎస్ ద్వారా వేస్తున్న సీసీ రోడ్డు పనులను నాణ్యతగా ఉండాలని ఆయన సూచించారు. అంకిల్ల గ్రామంలో వేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతతో కూడి ఉందని సర్పంచ్ దగ్గరుండి పర్యవేక్షించడం అభినందనీయమని అన్నారు. గ్రామాలలో చేస్తున్న పనులు భవిష్యత్తు తరాల వారికి ఉపయోగపడాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నరసయ్య, గ్రామ పెద్దలు రవీందర్ రెడ్డి, ఐకెపి సీసీ మల్లేష్, బుక్ కీపర్ టీ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పండిత, పీఈటీ జేఏసీల బతుకమ్మలతో నిరసన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** పీఈటీల అబ్గ్రేడేషన్ కొరకు రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంఈ డీఓ కార్యాలయం వద్ద పండిత, పీఈటీ జేఏసీ నాయకులు బతుకమ్మలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి తెలుగు, హిందీ, పీఈటీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంటనే అబ్గ్రేడేషన్ చేపట్టాలని సీఎం ఇచ్చిన హామీని నేరవేర్చాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, శ్రీనివాసులు, శేఖర్‌బాబు, శ్రీనివాసులు, శేఖర్ తదితరులు ఉన్నారు.



## తలసేమియా బాలునికి రక్తాన్ని అందించిన యువశక్తి ఫౌండేషన్



రక్తదానం చేస్తున్న యువశక్తి ఫౌండేషన్ సభ్యులు

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రం గోపాల్‌పేట మండలానికి చెందిన భీక్షిత్ అనే బాలుడు తలసేమియాతో బాధపడుతున్న కారణంగా ప్రతినెల రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉంది. యువ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4సంవత్సరాల తలసేమియా బాబు కి సవాయిగూడెం కి చెందిన ఫౌండేషన్ సభ్యుడు ఆంజనేయులు సరైన సమయంలో న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయడం జరిగింది. ప్రతి నెల బాబుకి స్వచ్చందంగా రక్తం సమకూరాస్థామని యువ శక్తి ఫౌండేషన్ స్టేట్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్‌తెలిపారు. కార్యక్రమంలోయువశక్తి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుని వివాహానికి హాజరుకండి: డీసీఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి

**రాజాపూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడు స్వరణ్ బాబు రోషిణి వివాహం ఈనెల 08వ తేదీన శంషాబాద్ లో 12న రిసెప్షన్ జడ్చర్ల పట్టనంలో జరిగే వివాహ మహోత్సవ వేడుకకు రావాల్సిందిగా తిరుమలాపూర్ గ్రామంలో పట్ల ప్రభాకర్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తరుపున గ్రామస్తులకు వివాహ పత్రికలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ డీసీఎమ్ఎస్ ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, మైపాల్‌రెడ్డి, కట్ట సంతోష్ కుమార్, యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, పార్టీ ప్రెసిడెంట్ పుల్లారెడ్డి, చుక్క మల్లయ్య, డిప్యూటీ సర్పంచ్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు పెరుమాళ్ల నరసింహులు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నరసింహమూర్తి, యాదగిరి, నరసింహ, చంద్రయ్య, నర్సిములు, గోపాల్, వార్డు సభ్యులు బాలయ్య, నర్సిములు, శ్రీనివాస్, యూత్ వింగ్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన అలంపూర్ ఎమ్మెల్యే



**అలంపూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం సిందనూర్ గ్రామ సర్పంచ్ రంగమ్మ అనారోగ్యంతో సోమవారం మరణించిన విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం వెంటనే ఆమె ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న దృశ్యం

**రాజాపూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఎంతో వరంలాంటిదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ భర్త మహిపాల్ రెడ్డొ పేర్కొన్నారు. మంగళవారం రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పాలలక్ష్మీ కి సీఎం రిలీఫ్ ఫండ్ రూ.41,500 చెక్కు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి మహిపాల్ రెడికడ, గ్రామ అధ్యక్షులు పుల్లారెడ్డి, పోలెపల్లి నర్సింలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఈ ఏడాదైనా సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

- రాజాపూర్ మండల సేవాలాల్ మహారాజ్ ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్



**రాజాపూర్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** ఈ ఏడాదైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లంబాడి జాతి ఆరాధ్య దైవం సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి గిరిజనుల ఆత్మభిమానాన్ని గౌరవించాలని రాజాపూర్ మండల సేవాలాల్ మహారాజ్ ఆలయ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డిగూడ ఎంపీటీసీ సభ్యులు సునీత శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీన జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన వార్తతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా జరపడం చాలా సంతోషకరమైన విషయమని కానీ మహారాజ్ జయంతి రోజున ప్రభుత్వ సెలవు లేకపోవడంతో బంజారా సమా జ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు జయంతి ఉత్స వాల్లో పాల్గొనలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## బాధితుడిని పరామర్శించిన ఎంపీపీ



కొమ్ము లింగయ్యను పరామర్శిస్తున్న ఎంపీపీ కొమ్ము మధు

**తెల్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన కొమ్ము పెద్ద లింగయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లోచికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న తెలకపల్లి ఎంపీపీ కొమ్ము మధు, ఎంపీటీసీ రెడ్డిపాకుల రమేష్ వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము ఆనంద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ప్రెస్ అకాడమీకి రూ.42కోట్లు సంక్షేమ నిధులు మంజూరు
- రాష్ట్ర అబ్కారీ, క్రీడలు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని రాష్ట్ర అబ్కారీ, క్రీడలు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు-143 ద్వితీయ వార్షికోత్సవ మహాసభ మంగళవారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లాలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా రాష్ట్ర మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 7వేల అక్రిడేషన్ కార్డులు ఉంటే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 20 వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ఉద్యోగులు, విద్యార్థులు, కవులు కళాకారులతో పాటు పత్రిక ప్రతినిధులు ఏకమై కొట్లాడి తెలంగాణ సాధించామన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించినందుకు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రెస్ అకాడమీకి రూ.42కోట్ల సంక్షేమ నిధులు సమకూర్చామన్నారు. ఈ నిధుల ద్వారా వచ్చే వడ్డీతో ఎవరైనా జర్నలిస్టులు మృతి చెందితే భార్యకు ఆర్థిక సహాయం, పెన్షన్, పిల్లల చదువుకు స్కాలర్ షిప్ ఇస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. 90 శాతం జర్నలిస్టులు మధ్య తగతి వారై ఆర్థిక స్థోమత లేకుండా ఇబ్బందులు పడుతారని, అందువల్ల వారికి ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కార్యచరణ చేస్తున్నారన్నారు. జర్నలిజాన్ని సమాజంలో నాలుగో స్తంభం అంటారని, సమాజంలో ఉన్న సమస్యలను బయట పెట్టి సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తుంటారన్నారు. కొంత మంది యూట్యూబ్ చానల్ పెట్టుకొని తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుంటారని, అలాంటి వారిని కట్టడి చేయాల్సిన బాధ్యతలు జర్నలిస్టులపైనే ఉందని సూచించారు. వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని, అప్పుడే జర్నలిస్టులకు గౌరవం పెరుగుతుందన్నారు. సమాజ శ్రేయస్సు కొరకు జర్నలిస్టుల సహకారం ఎంతో అవసరం ఉందని తెలియజేశారు. జర్నలిస్టులు ఏ పార్టీకి, ఏ పక్షానికి మద్దతు ఇవ్వదని, కానీ తెలంగాణ రాష్ట్ర అస్తిత్వం కొరకు 2001లో జర్నలిస్టు రాష్ట్ర యూనియన్ ఫోరమ్ ఏర్పడి తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఉద్యోగులు, రాజకీయ నాయకులు, విద్యార్థులను అలయి బలయి చేసి ఏకం చేసిందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014 తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ 143గా ఏర్పడిందన్నారు. కరోనా సమయంలో జర్నలిస్టులు కరోనా బారిన పడిన వాళ్లకు రూ.20వేల చొప్పున ఆర్థిక సహాయం చేసిందన్నారు. వివిధ కారణాల వల్ల మృతి చెందిన 475 మంది జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించామన్నారు. యాక్సిడెంట్‌లో గాయపడిన 150 జర్నలిస్టులకు రూ.50వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంత పవిత్రమైనదో పత్రిక విలేకరి వృత్తి సైతం అంతే ప్రాధాన్యత కలిగి ఉంటుందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న మీడియా ప్రతినిధులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు వ్యక్తిగతంగా తన వంతు సహకారం అందిస్తామని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలిపారు. నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు మర్రి జనార్ధన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని కొల్లాపూర్ నియోజకవర్గంలోని మీడియా ప్రతినిధులకు డబుల్ బెడ్‌రూంలు ఇచ్చేందుకు ఉత్తర్వు కాపీని సిద్ధం చేసినట్లు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. జర్నలిస్టులకు జీత భత్యాలు రావని, అయినప్పటికి నిత్యం ప్రజల పక్షాన నిలబడి సమాజంలోని అన్యాయాన్ని వెలికి తీసి సమాజ శ్రేయస్సు కొరకు పాటు పడుతానని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచంద్, జెడ్పీ ఛైర్‌పర్సన్ శాంతకుమారి, అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ప్రెస్ అకాడమీ సెక్రటరి మారుతి సాగర్, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ కల్పన భాస్కర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుర్మయ్య, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్లా, సంఘ నాయకులు యోగి, వెంకటయ్య, ఉమ్మడి జిల్లా నాయకులు, ఉమ్మడి జిల్లా టీయూడబ్ల్యూజే ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అల్లం నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# ఆరోగ్య యోగ్యం

- యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం
- మనస్సు, శరీరాన్ని అనుసంధానం చేసేందుకే యోగాభ్యాసం



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**
యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అనే అంశాలు యోగాలో నిక్షిప్తమై ఉన్నాయని యోగానిపుణులుపేర్కొన్నారు. యమ నియమాలన్ని సమయాల్లో నిర్వర్తించాల్సినవే. మిగతా ఆరు అంశాలు సాయం సంధ్యల్లో నిర్వర్తించదగినవి. సాధారణంగా మనిషి ఒక సారి శ్వాస తీసుకుంటే ఆక్సీజన్ 400 ఎంఎల్ నుండి 500 ఎంఎల్ ఉంటుంది. అదే యోగా సాధనలో ప్రాణాయామం ద్వారా శ్వాస తీసుకుంటే 4000 నుండి 5000 ఎంఎల్ అవసరముంటుంది. అంటే పదిరెట్లు శ్వాస తీసుకోవడం వల్ల శరీరానికిప్రాణాయామం చేకూర్చే మేలు ఎంతో తెలుస్తుంది. రోజు వారి దినచర్యలో భాగంగా నిత్యం యోగా సాధన వరుస క్రమంలో చేయాల్సి ఉంటుందని యోగానిపుణుల అభిప్రాయం. యోగా, జాగింగ్‌లో పలు రకాలు ఆసనాలు, సూక్ష్మ వ్యాయామం, ప్రాణాయామం, ధ్యానం, శాంతి సూక్తం. పలు ఆసనాలు సాధన చేయాలని యోగానిపుణుల సలహా.

ప్రతి నిత్యం ఉదయం మొదలు కొని రాత్రి వరకు విరామం లేకుండా ఉరుకులు, పరుగులు జీవితానికి కాసింత ఉత్సాహం కావాలి.. క్షణం తీరిక లేకుండా గడుపుతున్న ఈ రోజుల్లో మనస్సుకు ఉల్లాసం లేకపోతే ఏదో కలత.ఏపని చేయలేక పోతాం..ఇలాంటి పరిస్థితుల్లో శరీరం ఏపని చేయాలన్న మొరాయిస్తుంది.శారీరక ,మానసిక సమస్యలకు యోగా విరుగుడు అంటున్నారు వైద్య నిపుణులు, ఆరోగ్య నిపుణులు. డిజిటల్ ప్రపంచంలో ఆరోగ్య యోగంపై వార్త ప్రత్యేక కథనం..

**1.సూర్యనమస్కార్:** రెండు కాళ్లను నిటారుగా ఉంచాలి. రెండు చేతులను నమస్కార్ స్థితి లోకి తీసుకెళ్లాలి. అనంతరం సూర్యభగవాణుడు సూర్యనారాయణునికి నమస్కారం చేసుకోవాలి. నమసా ్కర్ స్థితిలోనే నెమ్మదిగా చేతులను కిందకి తీసుకొస్తు పాదాలను తాకించాలి. అనంతరం రెండు చేతులను నేలపై అరచేతులను ఆణించాలి. ఎడమ కాలును వెనక్కి పంపాలి. కుడికాలుపై 1 నిమిషం పాటు అలాగే ఉండాలి. రెండుకాళ్లను వెనక్కి పంపాలి. అనంతరం రెండు అరచేతులపై భారం వేయాలి. వెనక్కి పంపిన ఎడమకాలును యధాస్థితిలోకి తీసుకరావాలి. అనంతరం కుడికాలును యధాస్థానంలోకి తీసుకురావాలి. నిటారుగా నిలబడి సూర్యనమస్కార్ చేస్తుసూర్యభగవాణునికి నమస్కారం చేయాలి. ఇలా 5సారు్ల చేస్తే రక్తప్రసరణకు ఎంతోలాభం చేకూరుతుంది. కాళ్ల నొప్పులు, మోకాళ్లనొప్పులు తొలగిపోతాయి. ఉదయం లేదా సాయంత్రం వేళ 10 నిమిషాల సమయం పాటుసాధన చేస్తే ఆరోగ్యంగాఉంటారని యోగానిపుణుల అభిప్రాయం.

**2. వజ్రాసనం:** దండాసనంలో కూర్చోవాలి. పద్మాసనంలో కూర్చొని ప్రథమంగా ఎడమకాలును వెనక్కి మడవాలి. అనంతరం కుడికాలును వెనక్కి మడవాలి. రెండు మోకాళ్లపై కళ్లు మూసుకొని ధ్యానం చేస్తు 10 నిమిషాల పాటు వజ్రాసనంలో కూర్చోవాలి. అనంతరం వెనక్కి మడిచిన ఎడమ, కుడి కాలును యధాస్థితికి తీసుకరావాలి. పద్మాసనంలో కూర్చోవాలి. అనంతరం పద్మాసనంలో ఇష్టదైవాన్ని స్మరించుకొని 10 నిమిషాల పాటు ధ్యానం చేయాలి.

**3.వక్రాసనం:** దండాసనంలోనే కూర్చొని కుడికాలును మడచుకొని తొడవద్ద ఆనించాలి. ఎడమ కాలును చక్కగా ఉంచాలి. ఎడమ చేతిని కుడిపాదం వైపు. ఎడమ దిశ పొట్ట మధ్యకు తెచ్చి పాదం వద్ద నిలపాలి. కుడిచేతిని నడుము భాగం వైపు వెనుక భూమిపై చక్కగా ఉంచాలి. మెడను కుడివైపుకు తిప్పాలి. ఇలా రెండవ వైపు చేయాలి. వక్రాసనం ప్రయోజనం: నడుము వద్ద కొవ్వును తగ్గిస్తుంది. కాలేయం, ప్లహమునకు ఎంతో లాభం చేకూరుతుంది.

**4. గోముఖాసనం:** ప్రథమంగా నేలమీద కూర్చోవాలి. ఎడమ కాలును మడచుకొని మడమను కుడివైపు వద్ద ఉంచాలి. అనంతరం కుడికాలు వంచి ఎడమ పాదం వైపు రెండు మోకాళ్లు ఒకదానికొకటి స్పర్శించునట్లు వేయాలి. కుడిచేతిని పైకి లేపి వీపువైపునకు తిప్పి ఎడమ చేతిని వీపువెనుక నుండి తెచ్చి కుడి చేతిని పట్టుకొని మెడ, నడుము చక్కగా ఉంచాలి. ఒకవైపు నుండి దాదాపు ఒకనిమిషంపాటు చేసి అనంతరం ఇదే విధంగా రెండోవైపు చేయాలి.

గోముఖాసనం ప్రయోజనం.. అండకోశ వృద్ధి ప్రేగులకు బలం చేకూరుతుంది. ధాతు రోగం, బహుమూత్రం, స్త్రీలకు వచ్చే వ్యాధులను నియం త్రించేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. కాలేయం, మూత్రపిండాలకు బలాన్నిస్తుంది. కీళ్లవాతంను తగ్గిస్తుంది.

**5. పవన ముక్తాసనం:** వెల్లకిలా కాళ్లు రెండు చాపి అనంతరం కాళ్లను మడవాలి. రెండు చేతులతో కాళ్లను పట్టుకొని మోకాళ్లను పొట్ట వైపు మడచినొక్కి పట్టాలి. శ్వాస వదులుతూతలనుపైకి లేపాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ తల, కాళ్లు కింద పెట్టాలి. ఇలా రెండు సార్లు చేస్తే ఉచ్వాస, నిస్వాసలు గాలి వెలుపలికి వచ్చే స్తుంది. పవనముక్తానం సాధనవల్ల కలిగే ప్రయోజనం. గ్యాస్‌ట్రబుల్ ,తేన్పుల సమస్య ఉండదు. పొట్టలోని కొవ్వును తగ్గిస్తుంది. గుండెజబ్బు, కీళ్ల రోగాలు నయమవుతాయి. నడుమునొప్పితగ్గుతుంది. మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది.

**6. అనులోమ..విలోమ ప్రాణాయామం:** ముందుగా నేలపై వెలకిలా నిటారుగా పడుకొని రెండు కాళ్లు పైకెత్తి నిటారుగా ఉంచాలి. తలపై లేచి రెండు కాళ్లను చూస్తు రెండు చేతులు నడుముకు ఆనించి ఉంచాలి. అనంతరం ప్రాణాయామం శ్వాస పీలుస్తు వదులుతూ ధ్యానం చేయాలి. ప్రాణాయామం ద్వారా ప్రయోజనం. నాడులను శుద్ధి చేస్తుంది. గుండెలో బ్లాకేజ్‌లను తొలగిస్తుంది. మానసిక రోగాలు దూరమవు తాయి. మెదడుకు శక్తి లభిస్తుంది. రెండు కాళ్లను మడచుకొని పద్మాసన స్థితిలో కూరొ్చవ్వాలి. ప్రథమం కుడిచేతి, ఎడమచేతి వేళ్లను యోగ ముద్రలోకి తీసుకెల్లాలి. 10 నిమిషాల పాటు ధ్యానం చేయాలి. ధాన్యం అనంతరం కళ్లు తెరచుకొని మళ్లీ ధ్యానం చేస్తు ఇష్టదైవాన్ని స్మరించుకోవాలి.

**7.పద్మాసనం.. 8.సూర్యనమస్కార్...**
రెండు కాళ్లను నిటారుగా ఉంచాలి. రెండు చేతులను నమస్కార్ స్థితిలోకి తీసుకెళ్లాలి. అనంతరం సూర్యభగవాణుడు సూర్యనారాయణునికి నమస్కారం చేసుకోవాలి. నమసా ్కర్ స్థితిలోనే నెమ్మదిగా చేతులను కిందకి తీసుకొస్తు పాదాలను తాకించాలి. అనంతరం రెండు చేతులను నేలపై అరచేతులను ఆణించాలి. ఎడమ కాలును వెనక్కి పంపాలి. కుడికాలుపై 1 నిమిషం పాటు అలాగే ఉండాలి. రెండు కాళ్లను వెనక్కి పంపాలి. అనంతరం రెండు అరచేతులపై భారం వేయాలి. వెనక్కి పంపిన ఎడమకాలును యధాస్థితిలోకి తీసుకరావాలి. అనంతరం కుడికాలును యధాస్థానంలోకి తీసుకురావాలి. నిటారుగా నిలబడి సూర్యనమస్కార్ చేస్తు సూర్యభగవాణునికి నమస్కారం చేయాలి. ఇలా 5 సార్లు చేస్తే రక్తప్రసరణకు ఎంతో లాభం చేకూరుతుంది. కాళ్ల నొప్పులు, మోకాళ్లనొప్పులు తొలగిపోతాయి. ఉదయం లేదా సాయంత్రం వేళ 10 నిమిషాల సమయం పాటు సాధన చేస్తే ఆరోగ్యంగా ఉంటారని యోగానిపుణుల అభిప్రాయం.

## పండిత, పీఈటీ జేఏసీల బతుకమ్మలతో నిరసన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** పీఈటీల అప్‌గ్రేడేషన్ కొరకు రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంఫో డీఓ కార్యాలయం వద్ద పండిత, పీఈటీ జేఏసీ నాయకులు బతుకమ్మలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి తెలుగు, హిందీ, పీఈటీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంటనే అప్‌గ్రేడేషన్ చేపట్టాలని సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, శ్రీనివాసులు, శేఖర్‌బాబు, శ్రీనివాసులు, శేఖర్ తదితరులు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

**కల్వకుర్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వివిధ కాలనీల్లో సీసీ రోడ్ల పనులకు మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మసత్యంతో కలిసి ఎమ్మెల్యే జైపాల యాదవ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పట్టణంలోని ప్రేమ చావారి గల్లీ నుంచి ఈఎన్ఎన్ఎఆర్ స్కూల్ వరకు, దేవరకొండ రోడ్డు నుంచి జగతయ్య రైస్ మిల్లు వరకు, హనుమాన్ టెంపుల్ ముందు భాగంలో, పాత మసీద్ నుంచి కమ్యూనిటీ టాయిలెట్స్, రఘుపతిపేట రోడ్డు వరకు, శివాజీ చౌరస్తా నుంచి ఆకుల డబ్బా వరకు, ఏ టూ జెడ్ మెడికల్ హాల్ నుంచి వెంక టేశ్వరస్వామి దేవాలయం వరకు, మహబూబ్‌నగర్ రోడ్డు నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు సీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ రాచోటి శ్రీశైలం, వైస్ ఛైర్మన్ షాహేద్, కౌన్సిలర్లు బాలునాయక్, గోరటి శ్రీనివాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు షాన్‌వాజ్ ఖాన్, కుడుముల మనోహర్‌రెడ్డి, బావండ్ల మధు, మక్బూల్, రాము, జంగయ్య తదితరులు ఉన్నారు.

## క్లాస్‌మెట్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులుగా బాదం రాఘవేందర్

**కల్వకుర్తి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మంగళ వారం క్లాస్‌మెట్ క్లబ్ డివిజన్ కమిటీని రాష్ట్ర కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, పూర్వపు అధ్యక్షులు శోభన్‌బాబుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన క్లాస్‌మెట్ క్లబ్ అధ్యక్షులుగా బాదం రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా శివ్వ శ్రీని వాసులు, కోశాధికారిగా పోరెడ్డి రాజేందర్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో క్లాస్‌మెట్ క్లబ్ జిల్లా కార్యదర్శి లక్ష్మి నరసింహరావు, ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, శ్రీధర్, కృష్ణయ్య, సభ్యులు అశోక్, రమేష్, వెంకటేశ్వర్లు, కిషన్ తదితరులు ఉన్నారు.

## నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని సన్మానించిన సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి

**వెల్దండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** వెల్దండ మండల నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూప తిరెడ్డి, ఆర్యవైశ్యమహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తిర్మన్‌దాసు నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి పూరి రమేష్‌లతో పాటు ప్రెస్‌క్లబ్ కమిటీని శాలువాలతో సన్మానించి అభినందించారు. ఉప సర్పంచ్‌లు రాజునాయక్, నర్సింహ్మ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్‌లు నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని సన్మానించా రు. కార్యక్రమంలో క్యాసారపు వెంకటయ్య, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య, మాసుల బాలరాజు, రవిగౌడ్, వెంకటేష్ ముదిరాజ్, దేవేందర్ ముదిరాజ్, సమీర్ అహ్మెద్ షేక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## శివలింగానికి మహాన్యాస రుద్రాభిషేకం

**దేవరకద్ర, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పుట్టపల్లిలోని శివాల యంలో మంగళవారం శివ లింగానికి మహాన్యాస రుద్రాభిషేకం పూజ కార్యక్ర మాన్ని ఘనం గా నిర్వహించారు. శివస్వాముల అధ్వర్యంలో పూజారి మఠం సూరేశ్‌స్వామి ఈ పూజ నిర్వ హించారు. ఈ సందర్భంగా శివ లింగాన్ని అలంకరించి సాంప్రదాయరీతిలో పలు పూజలు నిర్వహించారు. రుద్రం, నమకం, చమకంలతో మహాన్యాస అభిషేకం నిర్వహించారు. గణపతిపూజ, పార్వతిదేవి, గౌరిపూజ లను నిర్వ హించారు. గ్రామదేవతలకు కాయకర్పూర పూజ నిర్వహించారు. లింగాష్టకం, శివాష్టకం, బిల్వాష్టకం, శరణుగోశతదితర పూజలు నిర్వహించారు. శివస్వాములతోపాటు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.